తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, ఫిబ్రవరి 11, 2025 | సంపుటి-1 సంచిక-61 పేజీలు - 07
The Largest Readers Local Digital



## విద్యుత్ శాఖకు..
# కాంట్రాక్టర్ స్పాట్

### కరెంట్ బిల్లుల నమోదులో మాయాజాలం

- పని కార్మికులది.. బిల్లు కాంట్రాక్టర్ ది..
- గతంలో అవినీతి ఆరోపణపై బిల్లుల నిలిపివేత
- పటాన్‌చెరులో మాత్రం 18 నెలల పెండింగ్ బిల్లులకు మోక్షం
- జీఎస్టీ, ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులు చేయకున్నా బిల్లులు మంజూరు
- బిల్లుల చెల్లింపులో ఓ అధికారి ప్రమేయం ?
- పనిచేయని వాళ్ళ పేర్లను ధ్రువీకరించిన అధికారులు
- పెండింగ్ పెట్టిన బిల్లులను ఎలా చెల్లించారో ?



రాజు తలచుకుంటే కొదువేముంది అన్న చందంగా తయారైంది పటాన్‌చెరు విద్యుత్ శాఖ అధికారుల తీరు.. కాంట్రాక్ట్ పేరు మీద లక్షల రూపాయలు అప్పనంగా కట్టబెట్టిన అధికారగణం.. గతంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఏజెన్సీపై పటాన్‌చెరు విద్యుత్ అధికారుల ఉదాసీనత.. బిల్లుల నమోదులో మాయాజాలం సృష్టించిన కాంట్రాక్టర్‌కు పైకం మంజూరు చేసి తమ పనితనాన్ని చాటుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి..తప్పుడు లెక్కలతో విద్యుత్ శాఖకు కాంట్రాక్టర్ స్పాట్ పెట్టిన వైనం వెలుగులోకి వచ్చింది.. సదరు ఏజెన్సీ మాయాజాలంపై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం.

వివరాలు 3లో

- ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్

## తెలంగాణలో బీఆర్ఎస్
# దుకాణం బంద్

- కేటీఆర్-కవిత-హరీష్ మధ్య మూడు ముక్కలాట..
- బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది
- ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కి ప్రతిపక్ష హోదా ఎందుకు?
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్

4





## ఎన్నికలు సజావుగా
# సాగేలా చూడాలి

2

- ఎన్నికల సంఘం ఆదేశాలు పాటించాలి
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ఎన్నికల విధులపై అవగాహన కలిగి ఉండాలి
- సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి




## బాధ్యతగా విధులు
# నిర్వర్తించాలి

- కేసుల పెండింగ్ లేకుండా చూడాలి
- స్టేషన్ రికార్డ్ లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- ఫిర్యాదు మొదలుకొని చార్జ్ షీట్ వరకు స్పష్టమైన డ్రాఫ్టింగ్ ఉండాలి
- సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్
- కానిస్టేబుల్స్‌కు శిక్షణ తరగతులు

2



4

## దత్తగిరి పీఠాధిపతికి
# అరుదైన గౌరవం

- డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌కు మహా మండలేశ్వర్‌గా పట్టాభిషేకం
- రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక వ్యక్తిగా గుర్తింపు
- ఆనందం వ్యక్తం చేసిన మఠాధిపతులు, భక్తులు

## అధికారుల చోద్యం
# వనంలో దుర్గంధం

- బోర్డులపైనే రాతలు.. మారని వెతలు
- మౌనం వీడని అటవీ శాఖ అధికారులు

4



## డంపింగ్ యార్డ్‌కు
# వ్యతిరేకంగా నిరసనలు

- కదం తొక్కిన మహిళాలోకం
- జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



4




## స్థానిక ఎన్నికలకు
# సన్నద్ధం కావాలి

- ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేసుకోవాలి
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధనలను పాటించాలి
- నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

6

## ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలి

### సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి



**సిద్దిపేట, ఫిబ్రవరి 10 (సిరి న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేలా చూడాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి సమక్షంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఈ డిస్టిక్ మేనేజర్ ఆనంద్ గ్రామపంచాయతీ మొదటి విడత, రెండో విడత ఎన్నికల పోలింగ్ అధికారులు, అధర్ పోలింగ్ అధికారులను మండలాల వారీగా మొదటి విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు.మొదటి విడత 14మండలాలకు 2750 మంది పోలింగ్ అధికారులు, 3342 మంది అధర్ పోలింగ్ అధికారులను, రెండవ విడత 12 మండలాలకు 2659 మంది పోలింగ్ అధికారులు, 3115 మంది అధర్ పోలింగ్ అధికారులు మొత్తం 11867 మంది అధికారులను కేటాయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో పాల్గొనే అధికారులు మరియు సిబ్బందికి ఎన్నికల విధులపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎన్నికల మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, జిల్లా పంచాయితీ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్స్ కు శిక్షణ తరగతులు

- పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలి
- కేసుల పెండింగ్ లేకుండా చూడాలి
- స్టేషన్ రికార్డ్ లపై అవగాహన కలిగి ఉండాలి
- ఫిర్యాదు మొదలుకొని చార్జ్ షీట్ వరకు స్పష్టమైన డ్రాఫ్టింగ్ ఉండాలి
- సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




**సంగారెడ్డి, ఫిబ్రవరి 10 (సిరి న్యూస్) :** జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టేషన్ రైటర్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. స్టేషన్ రైటర్స్ కొరతను అదిగమించడానికి జిల్లాలో కొత్తగా నియామకమైన పోలీస్ కానిస్టేబుల్స్ కు 3-రోజుల శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరు స్టేషన్ రికార్డుల గురించి తెలుసుకొని, పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ప్రతి రికార్డ్, హిస్టరీ షీట్స్ అప్డేట్ చేస్తూ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. స్టేషన్ రైటర్స్ గా పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా యస్.హెచ్.ఓ లకు సహకరించాలి, నేరం జరిగినట్లు ఫిర్యాదు అందుకున్న వెంటనే క్రైమ్ సీన్ కు చేరుకొని, నేరస్థలాన్ని ప్రొటెక్ట్ చేసి, నేరస్థల పోటోగ్రఫీ తీయించాలని అన్నారు. ఫిర్యాదు మొదలుకొని చార్జ్ షీట్ వరకు ప్రతి విషయాన్ని వివరంగా డ్రాఫ్ట్ చేస్తూ ఎదుటివారికి త్వరగా అర్థమయ్యేలా సింపుల్ పదజాలాన్ని వాడాలని అన్నారు. చిన్న కేసులలో వారం రోజుల లోపు చార్జ్ షీట్ దాఖలు చేసేవిధంగా స్పీడ్ వర్క్ చేయాలని సూచించారు. నిందితులకు న్యాయస్థానం ముందు శిక్ష పడినప్పుడే ప్రజలకు పోలీసులపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ ఎ.సంజీవ రావ్, డిటిసి డియస్పి సురేందర్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ కిరణ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, ట్రైనీ ఎస్ఐలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉత్సాహంగా యు ఖేల్ ఉత్సవ్

- క్రీడాపోటీల్లో పాల్గొన్న 350 మంది క్రీడాకారులు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 10 ( సిరి న్యూస్ ):** మై భారత్ నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ సంగారెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, సర్దార్ పటేల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఖేల్ ఉత్సవ్ ఉత్సాహంగా జరిగింది. అంబేద్కర్ స్టేడియం లో కబడ్డీ వాలీబాల్ మరియు బ్యాడ్మింటన్ ఆటలు అండర్ 1429 కేటగిరీ మాత్రమే, జిల్లా రెవిన్యూ అధికారి పద్మజ జిల్లా క్రీడల అధికారి ఖాసీంబేగ్, మరియు పట్టణ సీఐ, రమేష్ ప్రారంభించారు, జిల్లా నలు మూలల నుండి దాదాపు 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ వైస్ చైర్మన్ హరికిషన్, కబడ్డీ సెక్రటరీ హమ్మంత్ గౌడ్, జిమ్నాస్టిక్స్ కార్యదర్శి వెంకటేశం సంఘటన్ ప్రోగ్రాం ఇంచార్జ్ శేషవంత్ గౌడ్, క్రీడాసంఘం సంభ్యులు మచేందార్, రామాగౌడ్ ,కిష్టయ్య ,సుభాష్, గౌసుద్దీన్ పాల్గొన్నారు.

## బీసీ కులగణన శాస్త్రీయంగా నిర్వహించాలి

- ఆ తర్వాతే బీసీల జనాభా వెల్లడించాలి



**సంగారెడ్డి, ఫిబ్రవరి 10 ( సిరి న్యూస్ ):** స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ లకు చట్ట భద్ధత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి బిసి సంఘాల నాయకుల డిమాండ్ చేశారు. సోమవారం నాడు బీసీ ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో వివిధ కుల సంఘాల నాయకులు సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ కుల గణన తప్పుల తడకగా నిర్వహించారని, ప్రభుత్వం వెంటనే పునరాలోచించి బీసీ కులగణన స్పష్టంగా నిర్వహించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా బీసీ కులాల్లోని ప్రతి కుటుంబాన్ని గణించి పూర్తిస్థాయి కుల గణన వివరాలను వెల్లడించి బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు జి మణయ్య మేదర మహేంద్ర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర, రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున పాటిల్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు మామిళ్ల నాగభూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారాం, సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు కొప్పెరి వెంకట హరిహరికిషన్, కుమ్మర సంఘం రాష్ట్ర కార్యదర్శి కుమ్మరి సాయిలు తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టులో రాష్ట్ర స్థాయికి ముగ్గురు విద్యార్థులు ఎంపిక




**సంగారెడ్డి, ఫిబ్రవరి 10 ( సిరి న్యూస్ ):** సంగారెడ్డి లోని జిల్లా సైన్స్ కేంద్రంలో ఎఫ్ పి ఎస్ టి - సంగారెడ్డి జిల్లా శాఖ,జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భౌతిక రసాయన శాస్త్ర టాలెంట్ టెస్ట్ 2025 నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో మొత్తం 70 మంది విద్యార్థులు వారిలో ముగ్గురు సాడియా నౌశీన్, జడ్.పి.హెచ్.ఎస్ - మీర్జాపూర్ (బి) మం: న్యాల్కల్, అనిల్, జడ్పీహెచ్ఎస్ - ఇస్నాపూర్, మం: పటాన్ చేరు, 3.కార్తీక, టి జి ఎం ఎస్-బొల్లారం, మం: జిన్నారం ప్రథమ స్థానంలో నిలిచారు. వీరికి మెమోంటో ప్రశంసా పత్రం అందజేశారు. మిగితావారికి పార్టిషిపేషన్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ ముగ్గురు విద్యార్థులు ఈనెల 12న జరిగే జరిగే రాష్ట్ర స్థాయి భౌతిక రసాయన శాస్త్ర టాలెంట్ టెస్ట్ -2025* పోటీలలో సంగారెడ్డి జిల్లా తరపున పాల్గొననున్నారు.ఈ కార్యక్రమం లో డిఈఓ వెంకటేశ్వర్లు, డిసిఇబి చైర్మన్ ,లింబాజీ, జిల్లా సైన్స్ అదికారి.సిద్దారెడ్డి , ఎఫ్ పి ఎస్ టి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ , ఎఫ్ పి ఎస్ టి, అధ్యక్షులు మదన్ గోపాల్ , ఎఫ్ పి ఎస్ టి ప్రధాన కార్యదర్శి మురళీ ధర్, కోశాధికారి బి.నరేందర్ , ఎఫ్ పి ఎస్ టి జిల్లా కన్వీనర్ రమేష్ ,ఎఫ్ పి ఎస్ టి బాధ్యులు ఎన్. రమేష్ రాములు, రాజశేఖర్ చంద్రశేఖర్, ఓంకార్, భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.



# విద్యుత్ శాఖకు కాంట్రాక్టర్ స్పాట్

## కరెంట్ బిల్లుల నమోదులో మాయాజాలం

- పని కార్మికులది.. బిల్లు కాంట్రాక్టరుది
- గతంలో అవినీతి ఆరోపణపై బిల్లుల నిలిపివేత
- పటాన్‌చెరులో మాత్రం 18 నెలల పెండింగ్ బిల్లులకు మోక్షం
- జీఎస్టీ, ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులు చేయకున్నా బిల్లులు మంజూరు
- బిల్లుల చెల్లింపులో ఓ అధికారి ప్రమేయం ?
- పనిచేయని వాళ్ళ పేర్లను ధ్రువీకరించిన అధికారులు
- పెండింగ్ పెట్టిన బిల్లులను ఎలా చెల్లించారో ?

**రాజు తలచుకుంటే కొదువేముంది అన్న చందంగా తయారైంది పటాన్‌చెరు విద్యుత్ శాఖ అధికారుల తీరు.. కాంట్రాక్ట్ పేరు మీద లక్షల రూపాయలు అప్పనంగా కట్టబెట్టిన అధికారగణం..గతంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఏజెన్సీపై పటాన్‌చెరు విద్యుత్ అధికారుల ఉదాసీనత..బిల్లుల నమోదులో మాయాజాలం సృష్టించిన కాంట్రాక్టర్‌కు పైకం మంజూరు చేసి తమ పనితనాన్ని చాటుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి..తప్పుడు లెక్కలతో విద్యుత్ శాఖకు కాంట్రాక్టర్ స్పాట్ పెట్టిన వైనం వెలుగులోకి వచ్చింది...సదరు ఏజెన్సీ మాయాజాలంపై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం.**

-(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

సంగారెడ్డి జిల్లా పరిధిలోని పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ శాఖ కరెంట్ బిల్లుల నమోదుకు గాను కాంట్రాక్టర్ల ద్వారా స్పాట్ బిల్లింగ్ చేయిస్తూ ఉంటారు. ఇందు కోసం పటాన్‌చెరు విద్యుత్ డివిజన్‌లో అపరంజి అనే సంస్థ స్పాట్ బిల్లింగ్ కాంట్రక్టు ఏజెంటుగా వ్యవహరిస్తున్నారు. పటాన్‌చెరులో దాదాపు 2 లక్షల సర్వీసులకు గాను ఒక సర్వీస్ బిల్లు నమోదుకు 5 రూపాయల చొప్పున బిల్లుల చెల్లింపు జరుగుతుంది. కానీ పటాన్‌చెరు డివిజన్‌లో మొత్తం స్థానిక సిబ్బందే బిల్లులు నమోదు చేస్తారు. ఇందుకుగాను ఒక్కోచోట అక్కడి సిబ్బంది సంఖ్యను బట్టి నమోదు కోసం వారికి అధికారులు ఆయా ఏరియాలను కేటాయిస్తారు. స్థానిక ఏఈల ఆదేశాల మేరకు వాళ్ళు తమ విధి నిర్వణలో భాగంగా విద్యుత్ బిల్లులను నమోదు చేస్తారు. కానీ ఇక్కడ చిత్రం ఏమిటంటే ఆ కాంట్రాక్టర్ దగ్గర స్పాట్ బిల్లింగ్ చేసే ప్రావీణ్యం ఉన్న కార్మికులే ఉండరు. కానీ తానే బిల్లులు నమోదు చేయించినట్లు రికార్డులు మాత్రం సృష్టిస్తుంటారు. ఇందుకు అధికారుల అవినీతి భాగస్వామ్యం తోడవడంతో లక్షల రూపాయల ప్రజల సొమ్ము కాంట్రాక్టర్ పాలవుతున్నాయి. సదరు కాంట్రాక్టర్ ఇదివరకు సంగారెడ్డి, జోగిపేట డివిజన్‌లలో కూడా చేయని పనికి బిల్లులు చెల్లించాలని అభ్యర్థించగా అక్కడి డీఈలు తిరస్కరించారు. సదరు కాంట్రాక్టర్ తీరుపై గతంలో విజిలెన్స్ విచారణ సైతం జరిగింది. ప్రస్తుతం పటాన్‌చెరులో కూడా గతంలో ఉన్న డీఈ బిల్లులను తిరస్కరించగా ప్రస్తుత అధికారి మాత్రం అనుమతించడం.. 18 నెలల బిల్లు ఒకేసారి చెల్లించడం వెనక ఆంతర్యం ఏమిటో అర్థం చేసుకో వచ్చు. ఒకవైపు పారదర్శకతతో ముందుకువెళ్లేలా నిధుల ఖర్చులో యాజమాన్యం ఎంతో పద్ధతిగా వ్యవహరిస్తుంటే పని చేయకుండానే బిల్లు చెల్లించే ఈ వ్యవహారం ఏమిటో అధికారులే చెప్పాలి. ఈ విషయంపై మరింత లోతుగా విశ్లేషణ జరిపితే పటాన్‌చెరు విద్యుత్ డివిజన్‌లో ఇలాంటి చెల్లింపులు ఇంకెన్ని జరిగాయో తెలిసే అవకాశం ఉంది.

### జీఎస్టీ.. ఈపీఎఫ్.. ఎస్ఐ ఎగనామం?

ఇక్కడ మరో వింత విషయం ఏమిటంటే సదరు కార్మికులు పని చేసినందుకుగాను లక్షల రూపాయల జీఎస్టీ విద్యుత్ శాఖ చెల్లిస్తోంది. వాటిని సైతం సదరు కాంట్రాక్టర్ తిరిగి వాణిజ్య పన్నుల శాఖకు చెల్లించాలి. అది జరగలేదనేది విశ్వసనీయ సమాచారం. ఇందుకుతోడు సదరు కంటాక్టర్ తనవద్ద పనిచేస్తున్నట్టు చూపిన పేర్లలో కొందరికి తప్ప చాలా మందికి ఈపీఎఫ్, ఈఎస్ఐ కూడా చెల్లించలేదనేది ఆరోపణ. ఇక ఇదే విషయాన్ని పరిశీలించి బిల్లులు చెల్లించాల్సిన అధికారులే అవినీతికి లోనై ఆ కాంట్రాక్టర్కు సహకరించి బిల్లులు చెల్లింపు అయ్యేలా చేయడం కొసమెరుపు.

### ఆ 54 మంది పేర్లనే మార్చిమార్చి..?

పటాన్‌చెరులో 54 మంది స్కిల్డ్ కార్మికుల ద్వారా రెండు లక్షల సర్వీసుల కరెంట్ బిల్లు నమోదు చేపట్టినట్టు ఏఈల ద్వారా ధ్రువీకరించుకొని బిల్లు పెట్టిన కాంట్రాక్టర్ వద్ద అసలు అంత మంది కార్మికులే లేరని.. వీరి పేర్లనే గతంలో సంగారెడ్డి, జోగిపేటలలో పని చేసినట్టు రికార్డులు చూసినట్లు సమాచారం. అప్పట్లో కూడా అన్ని డివిజన్లలో మార్చిమార్చి వారి పేర్లనే నమోదు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి.



### పారదర్శకంగా బిల్లుల చెల్లింపు....
### భాస్కర్‌రావు, డీఈఈ, పటాన్‌చెరు డివిజన్

విద్యుత్ బిల్లులకు సంబంధించి అపరంజి కాంట్రాక్టర్‌కు పారదర్శకంగానే పెండింగ్ బిల్లులను చెల్లించాం. గతంలో అతనిపై వచ్చిన ఆరోపణలు తనకు తెలియదు. తాను చార్జి తీసుకునే ముందే కొన్ని బిల్లులు చెల్లించడం జరిగింది. కాంట్రాక్టుకు సంబంధించిన ఉద్యోగులకు కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించకపోతే సదరు కాంట్రాక్టర్‌కు నోటీసు కూడా ఇచ్చాం. జీఎస్టీ ఇతరత్రా బిల్లులను కట్ చేసిన తర్వాతనే బిల్లు చెల్లించడం జరిగింది. ఇందులో ఎలాంటి అవకతవకలు జరగలేదు.

# తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్

- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**గజ్వేల్, ఫిబ్రవరి 10 సిరి న్యూస్:** కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాడని, బీఆర్ఎస్‌లో కేటీఆర్ - కవిత - హరీష్‌రావుల మధ్య మూడు ముక్కలాట నడుస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్ చేశారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. సోమవారం గజ్వేల్ రిమ్మనగూడ ఎస్-4 వద్ద టీపీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. కుల గణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని తేల్చి చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయ్యిందని విమర్శించారు. ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కి ప్రతిపక్ష హోదా ఎందుకు? అని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫామ్‌హౌస్‌లో సేద తీరుతున్న స్థానిక ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత కేసీఆర్ అంటూ విమర్శించారు.జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్-బీజేపీ దోస్తీ కట్టిందని ఆరోపించారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బీఆర్ఎస్-బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీజేపీకి బీఆర్ఎస్ మద్దతిస్తోందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారని తెలిపారు. ఇక బీజేపీకి 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని విమర్శించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం వారి ఆనవాయితీ అని మండిపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కుల గణన సర్వే జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. కుల గణన సర్వేతో దేశానికి ఆదర్శంగా నిలిచామని, పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామన్నారు.



## వైభవంగా నూతన ఆలయ ప్రారంభోత్సవం

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

**అందోల్, ఫిబ్రవరి 10 సిరి న్యూస్ :** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవాలయం లో ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ దకూరి శంకర్,మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, మాజీ కౌన్సిలర్ పెట్లోళ్ల రేఖ ప్రవీణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య,మాజీ కౌన్సిలర్, నాని మాజీ కౌన్సిలర్ హరికృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ దుర్గేష్, మాజీ కౌన్సిలర్ తోట్ల రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## దత్తగిరి పీఠాధిపతికి అరుదైన గౌరవం

- డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌కు మహా మండలేశ్వర్‌గా పట్టాభిషేకం

**ఝరాసంగం ఫిబ్రవరి 10 సిరి న్యూస్ :** మండలంలోని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి కి డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ కు అరుదైన గౌరవం లభించింది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో కొనసాగుతున్న మహా కుంభమేళా లో వివిధ అఖాడలకు సంబంధించిన మఠాధిపతులు, పీఠాధిపతులు పాల్గొన్నారు. ఇందులో శంకరాచార్యులు స్థాపించిన జూన అఖాడ ఒకటి. (అఖిలభారత పంచదశనామ జూన అఖాడ) ఇది పరమేశ్వరుడు, దత్తాత్రేయ భగవానుని ఆరాధన దీని యొక్క లక్ష్యం. జున అఖాడకు తెలంగాణ రాష్ట్రం నుంచి మహామండలేశ్వర అధిపతిగా బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ను జున అఖడ అధిపతి ఆచార్య శ్రీ 1008 అవదేశానందగిరి మహారాజ్ సంబంధిత మఠాధిపతులు, అధికారులు సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ను ఎంపిక చేసి 1008 బిరుదు తో పాటు మహా మండలేశ్వర్ గా పట్టాభిషేకం నిర్వహించారు. దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి సంబంధించిన సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ను మహామండలేశ్వర అధిపతిగా నియమించడంపై ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, వివిధ ఆశ్రమాల మఠాధిపతులు పీఠాధిపతులు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.



## అధికారుల చోద్యం
# వనంలో దుర్గంధం




- బోర్డులపైనే రాతలు.. మారని వెతలు
- మౌనం వీడని అటవీ శాఖ అధికారులు

**సిరి న్యూస్ /గుమ్మడిదల రూరల్ :** అటవీ శాఖ అధికారుల చోద్యం వల్ల వనం దుర్గంధపూరితంగా మారుతుంది. అటవీ ప్రాంతంలో చెత్త, ప్లాస్టిక్ వెయ్యడం నిషేధం అని చట్టప్రకారం 25 వేల రూపాయలు జరిమానా అంటూ అడవి ప్రాంతంలో నిప్పు వేయరాదు బోర్డులపై అటవీశాఖ అధికారులు మాటలు నీటి మూటలుగానే మారుతున్నాయి. పచ్చని దట్టమైన అటవీ ప్రాంతంలో ఈ డంపింగ్ యార్డ్ లో ఉండేది ఏమిటి? చెత్తాచెదారం కాదా? భాగ్యనగరం నుండి తీసుకువచ్చే చెత్తాచెదారం ప్లాస్టిక్ పేపర్లు పచ్చని దట్టమైన అటవీ ప్రాంతంలో వేయడమే కదా మరి దానికి అటవీశాఖ అధికారులు ఎందుకు వ్యతిరేకించడం లేదు. పదిమందికి తెలిసే విధంగా రోడ్ల పైన అటవీశాఖ అధికారులు బోర్డులను ఏర్పాటు చేశారు కానీ పచ్చని చెట్ల మధ్య కాలుష్యాన్ని వెదజల్లే వ్యర్థాలను వెదజల్లే చెత్తని తీసుకొని వచ్చి వేస్తే ఎందుకు అధికారులు వ్యతిరేకించడం లేదు మద్దతు ఎందుకు పలుకుతున్నారని మండల కేంద్రమైన గుమ్మడిదల తోపాటు ప్యారానగర్ నల్లవల్లి కొత్తపల్లి బొంతపల్లి మంబాపూర్ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చెత్తా చెదారం వేసే డంపింగ్ యార్డ్ కు రోడ్డు కోసం అడవి శాఖ అధికారులు ఎందుకు అనుమతించారు.పదిమందికి ఉపయోగపడుతుందంటే అధికారం అడ్డం వస్తుంది ఎన్నో రకాలుగా వారిని ఇబ్బందులు గురి చేసే అటవీశాఖ అధికారులు ఈరోజు వేల మందికి నష్టం జరుగుతుంది అంటే ఎందుకు స్పందించడం లేదని నల్లవల్లి గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిరసనలు

- కదం తొక్కిన మహిళాలోకం
- జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 10 సిరి న్యూస్** ప్యారానగర్ లో ఏర్పాటు చేసే డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా రైతు ఐక్య కార్యాచరణ సమితి(జేఏసీ) ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గుమ్మడిదలలో భారీ ర్యాలీ సోమవారం నిర్వహించారు. నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆరవ రోజు మహిళలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ డంపింగ్ యార్డ్ ను పనులను నిలిపివేయక పోతే భవిష్యత్ తరాలలో మా పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారుతుందని మహిళలు భారీ నినాదాలతో మండల కేంద్రాన్ని దద్దరిల్లింపజేశారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ జైపాల్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి, మూడు చింతల నరేందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి,కాలకంటి రవీందర్ రెడ్డి మద్దుల బాల్ రెడ్డి, సదానంద రెడ్డి ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి జిన్న నాగయ్య, కాశ బోయిన ఆంజనేయులు, బందల అనిల్ కుమార్, దేవుని చెరువు నర్సింలు, కిచ్చన్న గారి శ్రీనివాస్ రెడ్డి, కర్ణాకర్ గౌడ్, బుచ్చగారి రామ్ రెడ్డి, మహిళా సంఘాలు, రైతు సంఘాలు, వర్తక సంఘం సభ్యులు, గ్రామంలోని వివిధ కుల సంఘాల సభ్యులు ర్యాలీలో పాల్గొన్నారు.



# విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు



▪ మండల విద్యాధికారి వెంకటేశం

**శంకరంపేట, ఫిబ్రవరి 10 (సిరి న్యూస్):** విద్యార్థులు కష్టపడి చదివితే జీవితంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పెద్ద శంకరంపేట మం డల విద్యాధికారి వెంకటేశం అన్నారు. సోమ వారం పెద్ద శంకరంపేట లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం లో భాగంగా విద్యార్థులు కలెక్టర్ గా పూజ, డిప్యూటీ కలెక్టర్‌గా రాఘవి, డీఈవోగా రాధిక, డిప్యూటీ డీఈవోగా ఆయేషా, ఎంఈఓ గా నాగలక్ష్మి, హెచ్ఎం గా కీర్తన, ఉపాధ్యాయులుగా సరళ, మానస, అఖిల, శ్రీవల్లి, వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది సిద్ధిరాములు, రాధిక, అశ్విని, రాణి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**చేగుంట, ఫిబ్రవరి 10, సిరి న్యూస్ :** మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని కర్నాల్ పల్లి గ్రామంలో ఉన్న శ్రీ సాయి బాబా ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు, అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వివిధ గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**రామయంపేట, ఫిబ్రవరి 10 (సిరి న్యూస్):** రామయంపేట్ మండలంరాయిలాపూర్‌గ్రామానికిచెందినమ్యాదరిలక్ష్మమ్మ మృతి చెందడంజరిగింది.విషయంతెలుసుకున్న గ్రామానికిచెందినగట్టు ప్రశాంత్ మృతురాలు కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సాయంచేశాడు.ఈకార్యక్రమంలోఆయనతోపాటు కొమిరెలాజర్, గట్టురాజు,రమేష్,మహేందర్‌మరియుకుటుంబసభ్యులుఉన్నారు.

# మృతుని కుటుంబాన్ని మైనంపల్లి పరామర్శ



**మనోహరాబాద్ , ఫిబ్రవరి 10 సిరి న్యూస్:** మండలంలోని దండుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు లక్ష్మారెడ్డి కుమారుడు శ్రీ వర్దన్ రెడ్డి గత రెండు రోజుల క్రితం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, రాష్ట నాయకుడు చిటుకుల మహిపాల్ రెడ్డిలు సోమవారం లక్ష్మారెడ్డి నివాసానికి చేరుకుని పరామర్శించారువారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, సొసైటీ డైరెక్టర్‌జావిద్‌పాషా,శ్రీహరిగౌడ్‌తదితరులుఉన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వై.అశోక్ కుమార్‌ను గెలిపించాలి



**సంగారెడ్డి, ఫిబ్రవరి 10 ( సిరి న్యూస్ ):** కరీంనగర్, మెదక్,ఆదిలాబాద్, నిజామాబాద్ టీచర్ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు, మెదక్ జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ రథసారధి టిపిటిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీ బిడ్డ వై అశోక్ కుమార్‌కు కరీంనగర్ మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, లోని టీచర్లు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**గుమ్మడిదల, ఫిబ్రవరి 10 సిరి న్యూస్ :** గుమ్మడిదల మున్సిపాలిటీలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. డీఈవోగా యశ్వంత్ ,ఎంఈఓ గా హాసిని, హెచ్ఎం గా అంకిత ఉపాధ్యాయులుగా హర్షిని ,నందిని, అర్చన, జయతి, ప్రణతి, ఖుషిబి హర్, జి.అక్షిత, మహేందర్, సాయి ప్రతాప్, రోహన్, నవీన్, నరేష్, విజయ్ వ్యవహరించారు. కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సబిత, పూజిత , గంగలక్ష్మి ఆనంద్ కుమార్, నాగరాజు పర్యవేక్షించి బాగా బోధించిన ఉపాధ్యాయులకు బహుమతులు అందించారు.

# నందు సింగ్ రాథోడ్‌కు రివార్డ్ అందజేత



**సంగారెడ్డి, ఫిబ్రవరి 10 (సిరి న్యూస్):** ప్రోహిబిషన్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పటాన్‌చెరు ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ నందు సింగ్ రాథోడ్ సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ రివార్డ్‌ను అందుకున్నారు. పటాన్‌చెరు ఎక్సైజ్ పరిధిలోని కోర్టు విధులు సక్రమంగా నిర్వహిస్తూనందుకు రివార్డుగా రూ.7000 నగదు అందజేసారు.

# వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడి పూజ



**జిన్నారం, ఫిబ్రవరి 10, సిరి న్యూస్ :** న్యూ్వ్య ్రయస్జిన్నారం గ్రామ శివారులోని తాంబేలు గుట్టపై సోమవారం శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.జిన్నారం గ్రామం శివనామస్మరణతో మార్మోగింది. అధిక సంఖ్యలో శివ స్వాములు పాల్గొని 12 జ్యోతిర్లింగాల పడి మెట్లపై ఒక్కొక్క కర్పూరం వెలిగిస్తూ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం శివాలయం నిర్మాణానికి ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఆర్ సత్యనారాయణ తన వంతు సాయంగా ఒక్క లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. అదేవిధంగా స్వాములకు భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శివాలయ సన్నిధాన స్వాములు, ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన చందాయిపేట్ విద్యార్థులు










**చేగుంట, ఫిబ్రవరి 10 సిరి న్యూస్:** నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ ఫలితాల్లో చేగుంట మండలంలోని చందాయిపేట్ ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న మాలోత్ రాహుల్, వడియారం ప్రభుత్వ పాఠశాలకు చెందిన వడ్ల సృజిత్ భార్గవ్, భవాని శ్రీజ ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్, లీలావతి తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఐడిఏ బొల్లారం, సిరి న్యూస్, ఫిబ్రవరి 10 :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని మంగళవారం నాడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కే బి ఆర్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీ లకు అనివార్య కారణాల వలన విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏ డి ఈ మాధవరావు, ఏ ఈ రామకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ అంతరాయాన్ని ప్రతి ఒక్కరూ సహకరించాల్సిందిగా వారు కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి




- ఎన్నికల నిర్వహణకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 10(సిరిన్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపిటిసి ,జెడ్ పిటిసి, గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ , ఎంపిటిసి ,జెడ్ పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ బూత్ లు మౌలిక వసతులు ఏర్పాటుచేయాలని అన్నారు . ఆర్ ఓ లకు ,ఏ ఆర్ ఓ లకు ,పి ఓ లకు ,ఏపిఓ లకు మాస్టర్ ట్రైనీలచే శిక్షణ ఇవ్వడం జరుకుతున్నదని, శిక్షణ లో నియమ, నిబంధ నలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులే కుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటి స్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించా లని అన్నారు. ఎన్నికల నిర్వహ ణలో రిటర్నిం గ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే సర్పం చ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామి నేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్లస్వీకరణప్రక్రియకుఅనువుగా ఉండే గ్రామ పంచా యతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపికచేసుకుని, నోటిఫికేషన్‌లో స్పష్టంగా వివరా లను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియల ను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రిం చాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసు కుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడిం చాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 11 తేదీన ఆర్ ఓ లకు ,ఏ ఆర్ ఓ లకు జహీరాబాద్ , నారాయణఖేడ్ , సంగారెడ్డి డివిజన్లలోనూ, 12,13 తేదీలలో పిఓ లకు ,ఏపిఓ లకు ఆయా మండల ప్రధాన కార్యాలయాలలోను , 15 తేదీన ఎంపిటిసి ,జెడ్ పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం శిక్షణకార్యక్రమం ఉంటుందని తెలిపా రు. అనంతరం మాస్టర్ ట్రైనర్ సంగమేశ్వర్ నామినేషన్ల ప్రక్రియ ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు . ఈ సమీక్ష సమావేశం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , డిపిఓ సాయిబాబా , ఎన్నికల నోడల్ అధికారులు , రెవెన్యూ డివిజినల్ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ పంటలపై దృష్టి సారించాలి

- లీవ్ ఫామ్ రిసోర్సెస్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కృష్ణ

**వెల్దుర్తి, ఫిబ్రవరి 10, సిరి న్యూస్:** వెల్దుర్తి రైతులు ఒకే రకమైన పంటలు కాకుండా ప్రత్యామ్నాయ పంటలైన ఆయిల్ ఫామ్ పంట సాగుపై దృష్టి సారించాలని లీవ్ ఫామ్ రిసోర్సెస్ మెదక్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ కృష్ణ అన్నారు.సోమవారం మండల పరిధిలోని ఎలుకపల్లి గ్రామంలో రైతు సత్యనారాయణ గౌడ్ సాగుచేసిన ఆయిల్ ఫామ్ పంటను పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని ఆయన అన్నారు. జిల్లాలో 900 ఎకరాలలో ఆయిల్ సాగు చేస్తున్నారని అందులో వెల్దుర్తి మండలం లో 150 ఎకరాలలో రైతులు ఆయిల్ ఫాం పంటను సాగు చేస్తున్నారని ఆయన ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల ఫీల్డ్ ఆఫీసర్ రాకేష్ రైతులు తదితరులు ఉన్నారు.



# జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు



- కాశగుట్ట మల్లన్న జాతరలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

**రామాయంపేట, ఫిబ్రవరి 10 (సిరి న్యూస్):** రామాయంపేట పట్టణంలో కాశ కుట్టపై వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. మల్లన్న స్వామిని సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సోమవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గౌరె పెంపకం దారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ మల్లికార్జున స్వామిని కూడా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌదరి సుప్రభాతరావు, డేమే యాదగిరి, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, ఎర్రగుల్ల రమేష్, ఊడెం దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఇన్స్పైర్ మనక్ సంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు ఎంపిక

- గైడ్ సిద్ధేశ పర్యవేక్షణలో డెస్క్ ఫిల్టర్ ప్రాజెక్టును రూపొందించిన కన్ సాన్ పల్లి విద్యార్థి స్రవంతి
- అభినందనలు తెలిపిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 10 (సిరి న్యూస్):** జాతీయస్థాయి ఇన్స్పైర్ మన అవార్డు కు సంగారెడ్డి జిల్లాకు చెందిన ప్రాజెక్టు ఎంపికయింది. జాతీయ స్థాయిలో మొత్తం 137 ప్రాజెక్టులకులను ప్రదర్శించగా అందులో నుండి తెలంగాణ రాష్ట్రానికి 4 ప్రాజెక్టులు ఎంపికైనాయి. అందులో సంగారెడ్డి జిల్లా నుండి ఒక ప్రాజెక్టు ఎంపిక కావడం జరిగింది. డెస్క్ ఫిల్టర్ ప్రాజెక్టు ఎంపిక.. జిల్లాలోని ఆందోల్ మండలం జడ్.పి.హెచ్.ఎస్ కన్సాన్ పల్లి పాఠశాలకు చెందిన ఎ .స్రవంతి విద్యార్థి తన గైడ్ టీచర్ సి.సిద్దేశ్ సహాయంతో రూపొందించిన డెస్క్ ఫిల్టర్ ప్రాజెక్ట్ ఢిల్లీ లో జరిగిన ఇన్స్పైర్ మనక్ జాతీయ స్థాయి ప్రదర్శనలో ఎంపికయింది. ఏ. స్రవంతి, గైడ్ టీచర్ సి. సిద్ధేశ ను జిల్లా




కలెక్టర్ క్రాంతి వల్లూరు , జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు డిసిఇబి సెక్రెటరీ లింబాజీ, జిల్లా సైన్స్ అధికారి సిద్ధా రెడ్డి అభినందించారు.

# ఓటు వినియోగంపై అవగాహన

**చిన్న శంకరంపేట, ఫిబ్రవరి 10 (సిరి న్యూస్):** దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు ఓటు అని సాంస్కృతిక కళాకారుల బృందం సభ్యులు ఆటపాటల రూపంలో అవగాహన కల్పించారు. మండల పరిధి కొరివిపల్లిలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఓటు హక్కు పై ఆటపాటల రూపంలో అవగాహన కల్పించారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కళాకారుల బృందం పేర్కొంది.

# ఫీనో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 10 ( సిరి న్యూస్ ):** డిఆర్డిఏ-సెల్ఫ్ హెల్ప్ కార్యక్రమంలో భాగంగా ఫీనో (ఫుడ్ న్యూట్రిషన్ హెల్త్ వాష్ ) కార్యక్రమాల పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. గ్రామీణాభివృద్ధి అధికారి యం.జ్యోతి , అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి జంగారెడ్డి, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి బాల్ రాజ్ , డిపిఎంలు జయశ్రీ , మల్లేష్ , కొమరయ్య, సత్యనారాయణ , ఏపీఎంలు రవిశేఖర్ , విశ్వేశ్వర్ ఏపీఎం, సీసీమారుతీ పాల్గొన్నారు. శిక్షణ అంశాలు 1) ఆరోగ్యమే మహా భాగ్యం 2) ఆహారంతో ఆరోగ్యం 3) పోషకాలు నష్ట పోకుండా వంట చేసే పద్ధతులు 4) పిల్లలు పోషణ 5) రక్తహీనత 6) 1000 రోజుల ప్రాముఖ్యత 7) పిల్లల పోషణ కు పాటించే పద్ధతులు 8) చేతుల పరిశుభ్రత 9) శుభ్రమైన సమతుల్యమైన ఆహారం 10) చెత్త నివారణ, పర్యావరణ పారిశుధ్యం అంశాల పై క్లుప్తంగా వివరించడం జరిగింది.

ఈశిక్షణ కార్యక్రమానికి అందోల్ క్లస్టర్ : (ఆందోలు, పుల్కల్, వట్పల్లి, హత్నూర, జిన్నారం, గుమ్మడిదల) నారాయణఖేడ్ క్లస్టర్: (నారాయణఖేడ్, కంగ్టి, కల్హేర్, సిర్గాపూర్, మనూర్, నాగల్గిద్దా ) కు సంబంధించి ఏపీఎం లు సి.సి.లు పాల్గొనడం జరిగింది.

# శివంపేట మండలంలో మహిళా ఓటర్లే అధికం




**శివంపేట్ ఫిబ్రవరి 10 ( సిరి న్యూస్ ):** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదట మండల జిల్లా పరిషత్ ఎన్నికలే నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతుండడంతో అధికారులు ఆ దిశ గా అడుగులు వేస్తున్నారు. శివంపేట్ మండలంలో 1 జెడ్పిటిసి, 12 ఎంపీటీసీ స్థానాలు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను విడుదల చేశారు. శివంపేట్ ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా ఓటర్ లిస్టు విడుదల చేశారు .శివంపేట్ మండలంలో మహిళా ఓటర్లే అధికంగా (17688) ఉన్నారు . పురుషులు 16647, మొత్తం ఓటర్లు 34336 ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా ,ఎంపీ ఓ తిరుపతిరెడ్డి , రాజు, నగేష్ , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు



**చిన్న శంకరంపేట, ఫిబ్రవరి 10,( సిరిన్యూస్)** : వివాహానికి వెళ్తున్నానని చెప్పి వెళ్లి వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండల పరిధి మల్లుపల్లిలో సోమవారం చోటుచేసుకుంది. చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మల్లుపల్లి గ్రామానికి చెందిన అరికెల సత్యనారాయణ వారం రోజుల క్రితం హైదరాబాదులోని బంధువుల వివాహానికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్ళాడు. వారం రోజులు గడిచినప్పటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువులు ఇంటి వద్ద, స్నేహితుల ఇంటి వద్ద గాలించిన ఆచూకీ లభించలేదు. భార్య బుచ్చమ్మ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# టాలెంట్ టెస్ట్ నందు వెల్దుర్తి జడ్పిహెచ్ విద్యార్థి ప్రతిభ



**వెల్దుర్తి, ఫిబ్రవరి 10, సిరి న్యూస్:** మెదక్లో జరిగిన జిల్లా స్థాయి భౌతిక రసాయన టాలెంట్ టెస్ట్ నందు జిల్లా స్థాయి లో మూడవ బహుమతి ని వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న జెగ్గ శ్రీచరణ్, పదవతరగతి విద్యార్థి గెలుపొందినారు. సోమవారం రోజున ఈ బహుమతిని జిల్లా విద్యాశాఖ అధికారి, కే. రాధాకిషన్ చేతులమీదుగా తృతీయ బహుమతి ని అందుకోవడం జరిగింది.జిల్లా స్థాయి లో గెలుపొందిన విద్యార్థికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మరియు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియ జేశారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు వెంకటస్వామి, చార్లెస్, అమూల్య లను విద్యాశాఖ అధికారి అభినందించినారు.